యర్రంశెట్టి అంజయ్య మృతి కాంగ్రెస్‌కు తీరని లోటని మాజీ మంత్రి, కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి దామోదర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని భక్తలాపురం గ్రామానికి చెందిన యర్రంశెట్టి అంజయ్య ఆదివారం మరణించగా అంజయ్య పార్థివ దేహంపై సోమవారం కాంగ్రెస్ జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రి ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, టిపిసిసి కార్యదర్శి తూముల భుజంగరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూముల సురేష్ రావు, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పీపా నాయక్ తండలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పీపా నాయక్ తండకి చెందిన గుగులోత్ వెంకన్న(47) రోజు మాదిరిగా పశువులను మేపడానికి వెళ్లి ప్రమాద వశాత్తూ విద్యుత్ షాక్ తగిలి అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతుని భార్య నీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కి తరలించి నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు. మృతునికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

'కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి'

నవతెలంగాణ-పాలకవీడు

కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అనంత ప్రకాష్ డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్న, ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఈ హామీ పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు. రైతు రుణమాఫీ, పేదలకు ఉచిత విద్యుత్తు పూర్తిగా అమలు జరగలేదన్నారు. హామీలపై కమిటీల పేరున కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వట్లేదు అన్నారు. మీరు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే భవిష్యత్తులో మీకు గత పాలకులకు పట్టిన గతి పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య, పార్టీ మండల నాయకులు మాతంగి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- **సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, ఉపాధ్యక్షులు ఎస్. రాధాకృష్ణ**

నవతెలంగాణ-మోతె



కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, ఉపాధ్యక్షులు ఎస్ రాధాకృష్ణలు అన్నారు. సోమవారం సిహెచ్ రవిచంద్ర అధ్యక్షతన నిర్వహించిన సీఐటీయూ మోతె మండలకమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి అనేక వాగ్దానాలు ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేసిన సందర్భంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తానని ఆనాడు కాంగ్రెస్ నాయకులు చెప్పారని కానీ నేడు పరిష్కరించడంలో విఫలం చెందారని అన్నారు రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యవసర వస్తువులు కూరగాయల ధరలు పెరిగిపోవడం వలన పాలకులు ధరలను నియంత్రించకపోవడం వలన కార్మిక వర్గం ఆర్థిక ఇబ్బంది పడుతుంది అని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికుల డిమాండ్ చేసిన సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తారని ఎన్నికల మేనిఫెస్టో తెలియజేసిందని గెలిచిన తర్వాత వాటిని భూ పరిష్కారం కొరకు నిరంతరం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొమ్మ గాని వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఒగ్గు సైదులు పరశురాములు వీరారెడ్డి గురవయ్య సైలాబు చంద్రయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

దళితులపై దాడి కేసును నిష్పక్షపాతంగా విచారణ జరపాలి

- **దళితసంఘాల ఆధ్వర్యంలో ఎస్పీకి వినతి**



నవతెలంగాణ-సూర్యాపేట

చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో దసరా పండుగ రోజు కనకదుర్గమ్మ ఉత్సవాల సందర్భంగా దళితులపై జరిగిన దౌర్జన్యంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నిందితులను వెంటనే అరెస్టు చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హాస్సేన్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపీలు అన్నారు. సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌కి వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. దసరా పండుగ రోజు బేతవోలు గ్రామంలో జరుగుతున్న కనకదుర్గమ్మ ఉత్సవాల్లో గ్రామానికి చెందిన బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన వట్టికూటి నాగయ్య అనే వ్యక్తి గుడిలో మూత్ర విసర్జన చేస్తుండగా ప్రశ్నించిన దళితులపై అకారణంగా మూకుమ్మడిగా 70 మంది అనుచరులతో వచ్చి దాడి జరిపారని విమర్శించారు. ఘటన జరిగిన సందర్భంగా అక్కడే ఆ గ్రామానికి ఎలాంటి సంబంధం లేని దర్శనం కోసం వచ్చిన కోదాడ టౌన్ సిఐ , ఇతర పోలీసులు కలిసి బాధితులైన దళితులపైనే లాటి ఛార్జ్ చేసి వారి మీదనే అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. దళితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్ళగా వారిపట్ల కోదాడ రూరల్ సీఐ దురుసుగా ప్రవర్తించి దళితుల అవమానపరిచే విధంగా గెట్ అవుట్ అంటూ స్టేషన్ నుంచి బయటికి వెళ్లగొట్టిందని విమర్శించారు. అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళితులు రాత పూర్వకంగా ఫిర్యాదు చేయగా పిటిషన్ మార్చి నిందితులకు అనుకూలంగా మరో పిటిషన్ వ్రాయించారని ఆరోపించారు. కోదాడ డిఎస్పి, కోదాడ రూరల్ సీఐలు రాజకీయాలకు తలొగ్గి నిందితులకు అనుకూలంగా వ్యవహరిస్తూ బాధితులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కోదాడ డిఎస్పి, కోదాడ రూరల్ సిఐలపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే దళితులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఎంక్వయిరీ చేసి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని ఎస్పీ తెలిపినట్లు సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, మాల మహానాడు జిల్లా నాయకులు బొల్లెద్దు వినయ్, కట్ట మురళి, ఎంఆర్పిఎస్ చిలుకూరు మండల అధికార ప్రతినిధి రమేష్, దళితులు రామకృష్ణ, మరియమ్మ శ్రీకాంత్, శివ, నవీన్, బూబమ్మ, రాజీవ్, వీరయ్య సుమతి, విజయ, రమణ, థిరపయ్య పాల్గొన్నారు.

పెంచిన ధరలను తగ్గించాలి

నవతెలంగాణ-చిలుకూరు



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువులపై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ ధ్రువ కుమార్కు వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసరాల వస్తువులపై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేని సమయంలో నూతన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని రైతు రుణమాఫీ వీలైనంత త్వరలో పూర్తిగా మాఫీ చేయాలని రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని పలు రకాల సూచనలను సూచించారు. మండల సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బుడిగం రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మునగాల సీపీఐ(ఎం) కార్యదర్శి దేవరం వెంకటరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జె నరసింహ రావు చిలుకూరు మండల కార్యదర్శి నాగాటి రాములు గద్దపాటి కిరణ్ భాష్యం లింగస్వామి కత్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బిక్కేరు వాగులో ఈతకు వెళ్లి బాలుడు మృతి

నవతెలంగాణ-నాగారం



సూర్యాపేట జిల్లా నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. స్నేహితులతో ఈతకు వెళ్లి వర్ధమానుకోట బిక్కేరువాగులో అదే గ్రామానికి చెందిన ఖమ్మం పాటి నాగరాజు-ఉపేంద్రల పెద్ద కుమారుడు ఖమ్మం పాటి మనీశ్వర్ గౌడ్(11) వాగులో గల్లంతయి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలుడు తన స్నేహితులతో కలిసి ఆదివారం మధ్యాహ్న సమయంలో ఈ తకు వెళ్లారు ఈ క్రమంలో బిక్కేరువాకు అడ్డంగా నిర్మించిన చెక్‌డాం వద్ద నీళ్ల ఉధృతి ఎక్కువగా ఉండడంతో బాలుడు అందులో పడి గల్లంతయ్యాడు. తోటి స్నేహితులు భయభ్రాంతులకు గురిఅయ్యి ఎవరి ఇంటికి వారు వెళ్ళిపోయారు. సాయంత్రం పూట మనీశ్వర్ తల్లిదండ్రులు చుట్టు ప్రక్కల వెతకగా ఆచూకీలభ్యం కాలేదు. దీనితో అనుమానం వచ్చి తోటి స్నేహితులను ప్రశ్నించగా వారు చాకచక్యంగా తమకేమీ తెలియదు అంటూ తప్పించుకునే ప్రయత్నం చేయగా స్థానిక పోలీసులు కలగజేసుకొని మందలియడంతో బీక్కేరు వాగులో పడిపోయాడని సమాధానం చెప్పడంతో ఆదివారం అర్ధ రాత్రి వరకు నీటిలో గాలించినా ఎంతకు మృతదేహం లభ్యం కాలేదు. కాగా సోమవారం మృతుని తల్లిదండ్రులు బంధువులు కలిసి వెతుకుతుండగా శవమై రాళ్ల మధ్య ఇరుక్కుపోయాడు. దీంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఘటన స్థలాన్ని నాగారం ఎస్ఐ ఐలయ్య గౌడ్ సందర్శించి పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలుడు తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నిరుపేద కుటుంబానికి చెందిన మణిశ్వర్ తల్లిదండ్రులు ఇల్లు లేకపోవడంతో కిరాయి ఇంట్లో అంత్యక్రియలు చేయలేక పక్క గ్రామమైన నాగారం బంగ్లాకు మృతుడి తల్లి అమ్మగారి ఇంటి వద్ద అంత్యక్రియలు నిర్వహించారు. ఈ ఘటన చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు. నిరుపేద కుటుంబమైన నాగరాజు కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-నాగారం

నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి మాట్లాడారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ఎవరైనా సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే శాఖాపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఫార్మసీ, ల్యాబ్ గదులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే వారికి అవసరమైన మందులు, టీ హబ్ ద్వారా ఉచిత రక్త పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. రిజిస్టర్, రికార్డ్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య సిబ్బంది గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ కాన్పు అయ్యేవిధంగా క్రమం తప్పకుండా వ్యాయామం చేసే విధంగా సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. వారి వెంట డాక్టర్ బొమ్మగని హర్ష వర్ధన్, సమాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, సూపర్ వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- **ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి**

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ప్రారంభించారు. అనంతరం గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. 20లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని బృందావనపురంలో 12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పరిధిలోని రత్నవరం లో



14 లక్షలతో అంగన్ వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా పదవురు నాయకులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ కవిత నాగరాజు, ఎంపీపీ జ్యోతి మధు బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అర్జీలను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ప్రజావాణిలో వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించి మాట్లాడారు. ప్రజలు ఇబ్బంది పడకుండా సాధ్యమైనంత త్వరగా ప్రజావాణి సమస్యలను త్వరిగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు తమ మండలంలో కొనుగోలు కేంద్రాలను నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఆశ కార్యకర్తలు రోజు వారి కార్యక్రమ వివరాలను నమోదు చేసుకొనుటకు ఆశ కార్యకర దినచర్య రికార్డ్‌లను కలెక్టర్ ఆశ కార్యకర్తలకు అందజేశారు. అనంతరం మోతెకి చెందిన రేణుక, గుర్కచర్లకి చెందిన నర్సయ్య, చంద్రయ్య, చివ్వేంల మండలం ఖాదర్ లకి వికలాంగుల ట్రై సైకిళ్ళు పంపిణీ చేశారు. నేటి ప్రజావాణిలో భూ సమస్యలకి సంబందించి 37 దరఖాస్తులు, డిఆర్‌డిఎ 25, పంచాయతీ రాజ్ శాఖకి సంబంధించి 7, జిల్లా సంక్షేమ శాఖకి 5, ఇతర శాఖలకి 20, మొత్తం 94 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ కిషన్, డిపిఓ నారాయణ రెడ్డి, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డియంహెచ్ఓ కోటాచలం, డిడబ్ల్యూఓ నరసింహ రావు, సంక్షేమ అధికారులు శంకర్, లత, అనసూయ, జగదీశ్వర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరిటీడెంట్‌లు పద్మారావు, సాయి గౌడ్ పాల్గొన్నారు.

బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి



సూర్యాపేట 35 సంవత్సరాలు నిండిన మహిళలందరూ ప్రతి సంవత్సరం విధిగా బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో బ్రెస్ట్ క్యాన్సర్‌పై చేపట్టిన అవగాహన 2కె కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్రెస్ట్ క్యాన్సర్ అనేది అంటువ్యాధి కాదని దీనిని గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. ప్రాథమిక స్థాయిలోనే దీనిని గుర్తించడం ద్వారా నివారించుకునే అవకాశం ఉందన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ అనేది కొందరికే కాదని ఎవరికైనా రావచ్చునని పేర్కొన్నారు. కావున 35 సంవత్సరాల నుండి మహిళలకు ప్రభుత్వ ఆసుపత్రులలో స్క్రీనింగ్ టెస్ట్, మెమోగ్రామ్ ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయలత మాట్లాడుతూ 1985 అక్టోబర్ నుండి, నేషనల్ బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన నెలగా నిర్వహిస్తోందన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌కు ఐదు రకాల ట్రీట్మెంట్లు ఉంటాయని, మామూలుగా అయితే సర్జరీయే ట్రీట్మెంట్ అని అయితే క్యాన్సర్ దశలను బట్టి కీమోథెరపీ, రేడియేషన్ వంటి ట్రీట్మెంట్లు చేస్తారని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల నుంచి మినీ ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్ భట్, సత్యనారాయణ, రమేష్, యశ్వంత్, ఈశ్వరమ్మ, రాకేశ్ చంద్ర, పావని, రూత్, సునీత, భూలక్ష్మి లు పాల్గొన్నారు.

తాళ్లసింగారంలో బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మినట్టయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ మహిళలు పోలీసులను కోరారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశయం మేరకు బెల్ట్ షాపులు తొలగించాలని నిర్ణయం మేరకు స్వచ్ఛందంగా మహిళలు పోలీసులను కోరారు.దీనికి చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ మన్మథకుమార్ స్పందించి గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మయ్య, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు దొనకొండ మంజుల, సుక్క సంగీత, సుజాత, నాయకులు దొనకొండ కృష్ణ, మండారి మార్కు, బాలయ్య, నల్ల గణేశ్, ఊదరి నర్సింహా, దొనకొండ నర్సింహా, మట్టపల్లి శ్రీశైలం, సుక్క నర్సింహా, మారయ్య, కృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

మంగళవారం | అక్టోబర్ 22, 2024 | www.navatelangana.com

యాదాద్రికి ఎంఎంటీఎస్

- త్వరలో పొడిగింపు పనులు
- యాదాద్రి-కొమురవెల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో రైల్వే అభివృద్ధి పనులు శరవేగంగా యాదాద్రి వరకు కొనసాగనున్నాయి.చర్లపల్లి టర్మినేటర్ రైల్వేకేంద్రం పూర్తితో పాటు ఈ పనులు చేయాలని నిర్ణయం తీసుకుంది.

ఎంఎంటీఎస్ పొడిగింపు.

హైదరాబాద్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించినున్నారు.ఈ రైల్వేలను సంబంధించి టెండర్లు పూర్తయ్యాయి. నిర్మాణ పనులు తర్వలోనే ప్రారంభంకానున్నాయి. కొమురవెల్లి మల్లన్న దేవాలయ సమీపంలో నూతన రైల్వేస్టేషన్ నిర్మాణం జరుగనున్నది.అది కూడా పూర్తయ్యితే యాదాద్రికి. కొమురవెల్లికి ప్రత్యేక ట్రైన్లు నడుస్తాయి.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను సోమవారం మండలంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన కొండపర్తి రాములుకు రూ.29వేలు, పొట్టశివకుమార్‌గౌడ్ రూ.22500లు, కడతల నరసింహ రూ.9500 చెక్కులను మాజీ గ్రామ సర్పంచ్ ప్రజ్ఞనాయక్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖఅధ్యక్షుడు కరంటోత్రా జేందర్‌రాథోడ్, మాజీసర్పంచ్ సరిపల్లిశైలజ సత్య నారాయణ,పేరుమల్ల క్రాంతి, ఈద శంకరయ్య,సిర్పంగి బాలకృష్ణ,పేరుమళ్ల మహేష్,కడ్తలా శంకరయ్య, బురుగు అంజయ్య,కడ్తలా కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పోరాట ఫలితమే బునాదిగాని కాల్వకు నిధుల మంజూరు

నవతెలంగాణ-మోత్కూర్

సీపీఐ(ఎం) దశాబ్దాల పోరాటఫలితంగానే బునాదిగాని కాల్వకు ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అన్నారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో సోమవారం విలేకర్లతో ఆయన మాట్లాడారు.బునాదిగాని కాల్వ పూర్తిచేసి సాగునీరు అందించాలని, ఆ పార్టీ దశబ్దాల కాలంగా,అనేక పోరాటాలు, ఉద్యమాలు, చేసిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హామీలు కాదు, నిధులు కావాలని, అడ్డగూడూరు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు రెండు రోజులు, బైకు ర్యాలీ నిర్వహించిన విషయాన్ని గుర్తు చేసారు. బునాదిగాని కాల్వ నిర్మాణానికి ప్రభుత్వం 267 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీసభ్యులు పసునూరి చంద్రారెడ్డి, దడిపల్లిప్రభాకర్, పానుగులరమేష్, కురిమేటి యాదయ్య మెతుకు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 29న జిల్లా కేంద్రంలో జరుగు మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సు జయప్రదం చేయాలని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం యాదాద్రి పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆలేరు నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఎస్పీ జిల్లా నాయకులు భూడిద జానీ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ,ఎంఎస్పి జాతీయ నాయకులు మందశంకర్‌మాదిగ, ఎమ్మార్పియాస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణమాదిగ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లానాయకులు ఎర్రగుంట ప్రభాకర్‌మాదిగ, గోపాల్‌దాస్ యాదగిరిమాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొల్లూరు హరీష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు వంకరి శ్రీకాంత్ మాదిగ,బొల్లారం రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతు కె .జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 61 దరఖాస్తులను స్వీకరించారు. రెవెన్యూ శాఖ 42, జిల్లా పంచాయతీ అధికారి 5, మున్సిపాలిటీ 4, జిల్లా ఎంప్లాయ్ మెంట్ 3, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ , మైనారిటీ, హౌసింగ్, చీఫ్ ప్లానింగ్,ఎస్సీ కార్పొరేషన్, ఆర్‌టీసీ, సంక్షేమ శాఖ నుండి ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ గంగాధర్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథరావు, జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, సూపరింటెండెంట్ పార్థ సింహరెడ్డి ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ కుటుంబాలకు ప్రశాంతత కల్పించండి

- 12వ బెటాలియన్ కానిస్టేబుల్ కుటుంబాల ఆవేదన
- నార్కట్‌పల్లి -అద్దంకి రహదారిపై నిరసన

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సమాజంలో ధన, మాన, ప్రాణ రక్షకులుగా పనిచేస్తున్న పోలీస్ కుటుంబాలకు మానసిక ప్రశాంతత కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తూ 12వ బెటాలియన్ కానిస్టేబుల్ కుటుంబాలు సోమవారం నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశాయి. మాభర్తలు ఇప్పటికే నెలకు ఒక్కరోజు కూడా పూర్తిగా కుటుంబంతో గడవలేక పోతున్నారని,



కొత్తగా తెచ్చిన టీజీఎస్పీ మ్యాన్యువల్ వల్ల ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీజీఎస్పీ మ్యాన్యువల్‌కు వ్యతిరేకంగా నల్గొండ 12 వ పోలీస్ బెటాలియన్ ముందు కానిస్టేబుల్ కుటుంబాలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడంతో పోలీస్ అమరవీరుల దినోత్సవం రోజున పోలీస్ కుటుంబాలు రోడ్డెక్కడంతో అక్కడ చర్చనీయాంశంగా మారింది. పోలీస్ కుటుంబాల సభ్యులకు నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, 12వ పోలీస్ బెటాలియన్ అధికారులు నచ్చజెప్పి వారి ఆందోళనను విరమింపజేశారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించని ప్రజాపాలన ప్రభుత్వం

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ విమర్శించారు.సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్ అధ్యక్షతన నిర్వహించామని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు విద్యారంగ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి విద్యారంగ సమస్యలు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలను మూడు సంవత్సరాలుగా విడుదలచేయని కారణంగా విద్యార్థులుయాజమాన్యాలు కళాశాలలబంద్ చేసే పరిస్థితి తెలంగాణలో దాపరించిందని తెలిపారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువుకు దూరమవుతున్న పరిస్థితి ఉన్నదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గురుకులాలు సంక్షేమ హాస్టల్ అద్దె విడుదల చేయకపోవడంతో గురుకుల తాళం వేసి నిరసన తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు భవానిశంకర్, సతీష్, చింటూ పాల్గొన్నారు.

స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాలో ఓటరు జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జండగే,స్థానిక సంస్థలఅదనపు కలెక్టర్ గంగాధర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి రెవెన్యూ డివిజన్ అధికారి అమరేందర్, ఎలక్షన్ సెల్ సూపర్డెండెంట్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

యాదాద్రి యాదవ సత్రం నిర్మాణపనులకు శంకుస్థాపన

- యాదవ సత్రానికి రూ.11 లక్షల విరాళం ప్రకటించిన ప్రభుత్వ విప్
- యాదవ సత్రం నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తా
- మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదాద్రి యాదవ సత్రం నిర్మాణపనులకు సోమవారం శంకుస్థాపన చేశారు.అఖిల భారత యాదవ మహాసభ నిర్మాణానికి రూ.11 లక్షల విరాళం అందజేయనున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో రెడ్డి సత్రం పక్కన రెండెకరల స్థలంలో అఖిల భారత యాదవ మహాసభ యాదవ సత్రం నిర్మాణానికి ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు.యాదవ సత్రానికి సంబంధించి ప్రభుత్వం నుంచి పరిపాలన అనుమతులు లేవి ఉన్నా సత్వరం పరిష్కరిస్తూ త్వరగా పూర్తికావడానికి తన వంతు సహకారం అందజేస్తానని తెలిపారు.యాదగిరిగుట్ట యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్ర పరిధిలో యాదవ సత్ర నిర్మాణం చేయడం మంచి విషయమన్నారు.. యాదవ సత్రం నిర్మాణం చేయడం వలన యాదవ కులస్తులతో పాటు ఇతర కులస్తుల కూడా అందుబాటులో ఉంటుందన్నారు.ల్యాండ్ దాదా ప్రకాష్ యాదవ్‌ను అభినందించారు.రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్నప్పుడు స్థలానికి సంబంధించి కోటి 20 లక్షల రూపాయలు మాఫీ చేయించినట్లు తెలిపారు. యాదవ్ సత్ర నిర్మాణానికి తన వంతు సహకారం పూర్తిగా ఉంటుందన్నారు. యాదవ సత్రానికి యాదవ కులస్తులతో పాటు ఇతరకులాలకు కూడా అనువుగా ఉండేటట్లు అన్ని హంగులతో నిర్మించనున్నట్లు తెలిపారు.అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, అఖిలభారత జాతీయ కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ యాదవ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ శాలువాతో పాటుగా శ్రీకృష్ణునికి సంబంధించిన చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు చింతల రవీందర్‌యాదవ్, వేణుగోపాల్‌యాదవ్, దారబోయిన శ్రీనివాస్ యాదవ్, దొంతిపోయిన శ్రీనివాస్‌యాదవ్, ధారబోయిన శ్రీనివాస్‌యాదవ్, గొర్ల యశ్వంత్ యాదవ్, ఏశం మనిషి యాదవ్, విజయ్‌యాదవ్ ప్రశాంత్‌యాదవ్, ట్రస్టు సభ్యులు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యంయాదవ్, అయోధ్యయాదవ్, మాజీ ఎంపీపీలు తోటకూర వెంకటేష్ యాదవ్, నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, యాదాద్రి భువనగిరి జిల్లాయాదవ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జినుకల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొన్నారు.

సియోల్‌లో మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారుల బృందం పర్యటన

- సియోల్‌లో నదుల ప్రక్షాళన పై పరిశీలించనున్న రాష్ట్ర ప్రతినిధుల బృందం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

దక్షిణకొరియా సియోల్‌లో నదుల ప్రక్షాళనను పరిశీలించేందుకు మంత్రులతో పాటు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వెళ్లారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నాలుగురోజుల పర్యటనలో భాగంగా నేడుసియోల్‌లోని చెంగిచియాన్ నదిసందర్శన,రివర్‌ఫ్రంట్ అధికారులతో చర్చలు,చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే వనరుల పునర్వినియోగ కేంద్రాన్ని సందర్శించినట్లు తెలిపారు.గతంలో ఈ సియోల్ నగరం నడిబొడ్డు నుండి ప్రవహించే చెంగిచియాన్ నదికూడా మన హైదరాబాద్ నుండి ప్రవహించే మూసీనది లాగానే మురికిమయంగా ఉండేదన్నారు.సియోల్ నగరపాలక సంస్థ ముందుకు వచ్చి ఈ నదిని ప్రక్షాళన చేసి పునరుజీవం పోశారు.నేడు అత్యంత సుందరమైన నగరంగా సియోల్ మారిందన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి కూడా హైదరాబాద్, తెలంగాణ ప్రజల భావితరాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మూసీనది ప్రక్షాళన చేయాలని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు.మూసీ నదికి పునర్జీవం పోస్తే హైదరాబాద్ మహానగరం కూడా సియోల్ నగరంగా అందంగా తయారవుతుందని తెలిపారు. వెళ్లిన వారిలో మంత్రులు



పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్యముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ శ్రీలత, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జీహెచ్ఎంసీ, మూసీ రివర్ ఫ్రంట్ అధికారులు ఉన్నారు.



ఎక్సలెన్స్ అవార్డును అందుకున్న యాదయ్య

నవతెలంగాణ-మోత్కూర్

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సేక్రెడ్ హార్ట్ హైడ్ హైస్కూల్, వ్యాయామ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న మోత్కూరు యాదయ్య,టీచర్స్ ఎక్సలెన్స్, అవార్డుకు ఎంపికయ్యారు.ఈ నెల 20న హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో ఈ అవార్డును శారద ఎడ్యుకేషనల్ సొసైటీ స్కైలైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధక్రీడలలో అనేక మంది క్రీడాకారులను రాష్ట్ర,జిల్లా స్థాయిలో ఆడించినందుకు ఈ అవార్డును మోత్కూరు యాదయ్యకు అందజేశారు.వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ యంతానయ్య, వైస్‌ప్రిన్సిపాల్ సిస్టర్ జాన్సీ, ఉపాధ్యాయబృందం శుభాకాంక్షలు తెలిపారు.

బాలసదనం సంఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో బాలికపై జరిగిన లైంగికదాడిపై సమగ్ర విచారణ జరిపి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే కు బాలల హక్కుల పరిరక్షణ వేదిక, హ్యూమన్ రైట్స్ కమిషన్, ఏఐఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ సాయంత్రం 6 గంటల తర్వాత బాలసదనం లోనికి మగవారికి ప్రవేశం లేకున్నా, సాయంత్రం 7 గంటలకు అవగాహనా సదస్సు ఎలా ఏర్పాటు చేసారని ఆయన ప్రశ్నించారు. అదే రోజు రాత్రి 8 గంటలకు అమ్మాయి, తనపై జరిగిన లైంగిక దాడి గురించి చెప్పగా, బాలసదనం సూపరింటెండెంట్ లలిత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ అసిస్టెంట్‌కు చెప్పగా విషయాన్ని దాటవేస్తూ, అటెండర్ మంచివాడని, అమ్మాయి అబద్ధం చెబుతుందని మభ్యపెట్టి వెళ్ళినట్టు సూపరింటెండెంట్ లలిత తెలిపారని వెంకటేష్ అన్నారు.ఆ తర్వాత విషయాన్ని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మెన్‌కు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూపరింటెండెంట్‌కు, డీసీపీఓకు సమాచారం ఇచ్చినట్టు ఆమె తెలిపారన్నారు. అదే రోజు సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయాల్సిన అధికారులు విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారో అర్థం కావడం లేదన్నారు.బాలల హక్కులకు భంగం కలిగించినందుకు బాలసదనం సూపరిం టెండెంట్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మెన్, డీసీపీఓలపై ఫోక్సో చట్టం సెక్షన్ 19, 20 ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో నేషనల్ హ్యూమన్ రైట్స్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్, నాయకులు లోకేష్ ఉన్నారు.

లైంగిక దాడిని ఖండిస్తున్నాం

ఐద్వా జిల్లాకార్యదర్శి బట్టుపల్లి అనురాధ

జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వారి రక్షణ కోసం ఏర్పాటుచేసిన సమావేశంలో బాలికపై జరిగిన లైంగిక దాడిని ఖండిస్తున్నాం.బాలికపై జరిగిన లైంగిక దాడిపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కొనుగోలు కేంద్రాలను.సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.నార్కట్‌పల్లి మండలంలోని చిప్పలపల్లి, బాజకుంట, బెండలపాడ్ గ్రామలో పీఏసీఎస్,ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్,ఏపీఎం శ్రీదేవి, పీఏసీఎస్ చైర్మెన్ కసిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య నాయకులు బండ సాగర్‌రెడ్డి, బండ అమృత రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, మండల అధికారులు పాల్గొన్నారు.

నేడు ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మంగళవారం జరిగే ధర్నాను రైతులు విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు రైతులుధాన్యాన్ని మార్కెట్ యార్డు లలో పోసి 15 రోజుల వుతున్నా మార్కెట్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి మార్కెట్‌లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నేడు రైతుల ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు సోమవారం పట్టణకేంద్రంలోని మార్కెట్ యార్డును సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ



కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తో పూర్తిగా నిండిపోవడంతో రైతులు తెచ్చే ధాన్యం స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలోమంచాల మధు రైతులు పాల్గొన్నారు.

అంబుజా కంపెనీని వ్యతిరేకిస్తూ కరపత్రాల పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేటలో ఏర్పాటు చేయబోతున్న అంబుజా సిమెంట్ కంపెనీని రద్దుచేసి పరిసర గ్రామాలను కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిరిపురం గ్రామ అఖిల పక్షాలతో కలిసి కరపత్రాలను విడుదల చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం),బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బలుగూరి అంజయ్య, అంబటిమల్లారెడ్డి, బడుగురమేష్, బండ శ్రీనివాస్‌రెడ్డి, కూనూరు ముత్తయ్య, అంబటి సురేందర్‌రెడ్డి, మిర్యాల భాస్కర్, రాపోలు ప్రభాకర్, దాసిరెడ్డి వెంకట రమణారెడ్డి, ఏళ్ళ కన్నారెడ్డి, మార్త భూపాల్‌రెడ్డి, కూనూరు రమేష్, నర్సింహ, దాడి సుభాష్‌రెడ్డి, సాల్వేరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



రాఘవపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-బీబీనగర్



మండలపరిధిలోని రాఘవపురం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి సీపీఐ(ఎం) గ్రామ శాఖ 9వ మహాసభ కు ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామ మార్కెట్ కు రైతులు పండించిన ధాన్యం రాశులతో పడిగాపులు కాస్తున్నారని అన్నారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఇందిరమ్మ కమిటీలే దే తుది నిర్ణయం అనే విదానాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం రాఘవపురం గ్రామ శాఖ సీపీఐ(ఎం) నూతన కార్యాలయం మేకల బాబు సహాయ కార్యదర్శులను సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మేకల బాలయ్య, ఎర్రోళ్ల రంజిత్, శ్రీరాములు, మేకల బలరాం, మూర్తిగళ్ల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వార్డుకు మంచినీళ్లు అందించడమే మా లక్ష్యం

- మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పట్టణంలో ప్రతి వార్డుకు మంచినీటి వసతిని కల్పించడమే మా కర్తవ్యమని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని 23వ వార్డులో పురపాలక సంఘం నిధులనుండి బోరు వేయించే కార్యక్రమాన్ని నిర్వహించారు.వార్డు ప్రజల సమస్యను తీర్చడానికి బోర్ వేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పడిగల ప్రదీప్ రేణుక, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పోతంశెట్టి మంజుల, వార్డు నాయకులు గాయ పాకస్వామి,పరమేష్,క్రాంతి,నరేందర్,ప్రమోద్,శివ, మధు,లక్ష్మీ,పద్మ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండలకార్యదర్శిగా ఆంజనేయులు

నవతెలంగాణ-మోటకొండూర్




సీపీఐ(ఎం) మోటకొండూర్ మండల 3వ మహాసభలో మండల నూతన కమిటీ 11 మందితో నూతన మండల కార్యదర్శిగా కొల్లూరి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆపార్టీ జిల్లా కమిటీసభ్యులు బొలగాని జయరాములు ఆదివారం విలేకర్లతో తెలిపారు అనంతరం నూతన మండలకార్యదర్శిగా ఎన్నికైన కొల్లూరి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొ ంటున్న సమస్యల పరిష్కారానికై ప్రజలతో చర్చించి ఉద్యమాలు నిర్వహించడంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాసంఘాలను బలోపేతం చేసి ప్రజా పునాది పెంచుకోవడం కోసం కృషిచేస్తానన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన గ్రామలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.ప్రజల్లో ఉంటూ ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వ హామీల అమలుకై ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామన్నారు.నూతన మండల కమిటీ సభ్యులుగా కొమ్మగాని దశరథ, బైరపాకసర్వయ్య, బందెల పోచయ్య, చీరాల ఉపేందర్, కాళీయ గోపాల్, కొల్లూరి సుధాకర్, వడ్డెబోయిన మహేందర్, చెరుకుఅనిల్, దూడల వసంత, ఆడెపు లక్ష్మమ్మ, పాల్గొన్నారు.

2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్డీవోను అడ్డుకున్న బాధితులు

నవతెలంగాణ-వలిగొండ

త్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ను మార్చాలని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూనిర్వాసితులకు బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం మూడురెట్లు అధికంగా నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకున్న భూనిర్వాసితుల సంఘం ం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని చౌటుప్పల్ ఆర్డీవో నిర్వహించిన ప్రజా భిప్రాయ సేకరణను అడ్డుకున్నారు. కార్యక్రమానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మద్దతు తెలిపి మాట్లాడారు.త్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో ప్రభుత్వం 40 కిలోమీటర్ల మేరకు రోడ్డు నిర్మాణం చేపడుతూ యాదాద్రి



భువనగిరి జిల్లాపరిధిలోని వలిగొండ,చౌటుప్పల్,భువనగిరి ప్రాంతాల్లో 28 కిలోమీటర్లకు పరిమితం చేయడం కార్పొరేట్ దివిస్ యాజమాన్యానికి తలొగ్గడమేనన్నారు. ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు ఇతర ప్రాంతాల్లో భూములను కొనివ్వాలన్నారు.బహిరంగ మార్కెట్ విలువను ఆధారం చేసుకొని రైతులకు మూడు రెట్ల నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు. .ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం నియోజకవర్గ నాయకులు దబ్బేటి రాములు,నాగేల్లి దశరథ,సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, మండలనాయకులు మెట్టు రవీందర్‌రెడ్డి, గూడూరు నర్సిం హారెడ్డి, మాజీ ఎంపిటిసి గూడూరు లక్ష్మమ్మ, గాజుల ధనలక్ష్మి,జక్కుల మత్స్యగిరి, సోలిపురం మల్లారెడ్డి, బోగులు సుదర్శన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

భువనగిరి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మెన్‌గా ఎన్నికైన కనకుంట్ల రేఖ బాబురావు, వైస్‌చైర్మెన్, డైరెక్టర్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని కలిసి ,కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఘట్కేసర్ లో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందజేసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బొల్లెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కిడి బాలయ్య, మాజీ ఎంపీటీసీ గడ్డమీది వీరస్వామిగౌడ్ మాట్లాడుతూ బొల్లేపల్లి గ్రామానికి చెందిన ఒక సామాన్య కార్యకర్తకు



ఇలాంటి గొప్ప అవకాశం రావడం చాలా సంతోషమని కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తను పార్టీ ఏ రోజైనా గుర్తించి న్యాయం చేస్తది అనడానికి ఇదే నిదర్శనన్నారు.ఈ కార్యక్రమంలో గోదా మల్లేశంగౌడ్, పంజాల సత్యనారాయణ, నాంపల్లి మల్లేశం, కృష్ణారెడ్డి, గుండు కృష్ణ, హరిశంకర్, మాద సత్యనారాయణ, అశోక్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండల్, బాలస్వామి,ప్రభాకర్, లక్ష్మణ్, సురేష్, సందల మహేష్ లు పాల్గొన్నారు.

ప్రాణాలు పోయిన సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు కానివ్వం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేటలో ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని మా ప్రాణాలు పోయిన ఏర్పాటు కానివ్వబోమని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఫ్యాక్టరీ గేటు వద్ద స్థానిక నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును మండలంలోని అన్ని వర్గాల ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని ఆయన తెలిపారు. రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన సిమెంట్



ఫ్యాక్టరీ ఏర్పాటును వెంటనే రద్దు చేయాలని కోరారు.ఈనెల 23న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అన్ని వర్గాలు పాల్గొని ఫ్యాక్టరీ వద్దని నినాదించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సిమెంట్ కంపెనీ ఏర్పాటును రద్దు చేయని పక్షంలో అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ వైస్‌చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, గొరిగె నరసింహా, పున్న వెంకటేశం, ఎండి అమేర్, మాజీ సర్పంచులు కోళ్ల స్వామి, మెట్టు మహేందర్ రెడ్డి, రేఖ యాదయ్య, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు బద్దుల రమేష్, ఎస్.కె చాంద్, కూనూరు ముత్తయ్య, బత్తుల వెంకన్న, మిర్యాల మల్లేశం, బాలగోని శివ, లవణం రాము, రామిణి లక్ష్మణ్, బొడ్డు అల్లయ్య, కూనూరు శ్రీనివాస్, జంగిలి నరసింహ, కోళ్ళ కిషన్, ఆవుల నరేందర్, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, బొడ్డుపల్లి రాజు, మోటి రవీందర్ పాల్గొన్నారు.

రాజపేటలో మంచినీటి సహాయకుల శిక్షణా శిబిరం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మంచినీటి సహాయకుల శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ అరుణ కుమారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.నాగవేణి, మండల పంచాయతీ అధికారిఆవుల కిషన్, మిషన్ భగీరథ ఏఈ వెంకటరమణ పాల్గొన్నారు.

ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన గిరి యాదయ్య

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ నూతన ఇన్‌చార్జ్ సీఈవో ఆర్వి కర్ణన్‌ను సోమవారం హైదరాబాద్ సెక్రటేరియట్‌లోని ఆయన ఛాంబర్‌లో ఆరోగ్య మిత్రల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గతంలో ఆరోగ్యమిత్రలకు ఇచ్చిన హామీ అయినటువంటి డాటా ఎంట్రీ ఆపరేటర్ (డిఇఓ) క్యాడర్‌ను తక్షణమే అమలు చేయాలని మంత్రికి, సీఈఓ కు విజ్ఞప్తి చేయడం జరిగిందని వారు త్వరలోనే ఆరోగ్య మిత్రల క్యాడర్‌ను చేంజ్ చేస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు భూపాల్, హైదరాబాద్ అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

నూజివీడు పత్తి పంటపై క్షేత్ర ప్రదర్శన

పెద్దవూర: మండల కేంద్రంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన ఇరుమాది రామిరెడ్డి అనే ఆదర్శ రైతు సాగుచేసిన నూజివీడు సీడ్స్ వారి ఆధ్ ఎన్ సీ ఎస్ 1134 అనే పత్తి రకంపై సోమవారం కంపెనీ ప్రతినిధి ఏండీఓ బాలకృష్ణ యాదవ్ క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆధ్య అనే పత్తి వంగడం అన్ని రకాల చీడ పీడలను తట్టుకొని అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకునే శక్తి ఉంటుందని అన్నారు. అలాగే గులాబి రంగు పురుగు ఉధృతి నుండీ తప్పించుకొని మొదటి కోతలోనే 80శాతం పత్తి తీసుకోవడానికి అనుకూలంగా ఉండి అధిక దిగుబడి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక డిస్ట్రిబ్యూటర్ కోటేశ్వర్రావు రైతులు సాంబయ్య,ముత్యాలు, వెంకన్న, వెంకటరెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, సాలయ్య అదేవిధంగా చుట్టూ పక్కల గ్రామాలనుండి రైతులు పాల్గొన్నారు.

డిసెంబర్ 3నుంచి సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

- ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

డిసెంబర్ 3, 4 తేదీలలో మిర్యాలగూడలో సీపీఐ(ఎం) జిల్లా 21వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక బృందావన్ గార్డెన్‌లో సీపీఐ(ఎం) జిల్లా మహాసభల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాలకు నిలయంగా మారిన జిల్లాలో ఎర్రజెండాకు పేద ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని తెలిపారు. నోట్ల రాజకీయాలు వచ్చిన ప్రస్తుత తరుణంలో మిర్యాలగూడలో జిల్లా మహాసభలు నిర్వహించడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. ప్రజా ఉద్యమాలతోనే పార్టీ బలోపేతం అవుతుందని కార్యకర్తలు దానికోసం కృషి చేయాలని కోరారు. ఇంటింటి సీపీఐ(ఎం) ద్వారా జిల్లా మహాసభల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి రాజకీయంగా చైతన్య పరచాలని కోరారు. డిసెంబర్ రెండో తేదీన జిల్లా మహాసభల సందర్భంగా పదివేల మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభల విజయవంతం కోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల



హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టేందుకు ఉద్యమాలు చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, లక్ష్మీనారాయణ, కందల ప్రమీల, బండ శ్రీశైలం,సయ్యద్ హషం, కూన్ రెడ్డి నాగిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు వీరే పల్లి వెంకటేశ్వర్లు,నూకల జగదీష్ చంద్ర, రవి నాయక్, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, వినోద్ నాయక్, ఆయూబ్, చౌగాని సీతారాములు, ఎండి అంజాద్, తిరుపతి రామ్మూర్తి, ఎండి సలీం, సత్తయ్య, అవుతా సైదులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

మంగళవారం | అక్టోబర్ 22, 2024 | www.navatelangana.com

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు తుంగతుర్తి నందు
ఓ.ఎస్.నెం. 67/2022

మధ్య:
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుమలగిరి బ్రాంచి ....వాది

మరియు

1. వడ్లమాల చంద్రమోహన్ తండ్రి: వి.సాయిలు, వయస్సు:44 సంలు, వృత్తి: వ్యాపారం, నివాసం:ఇం.నెం.6-96, బీసి కాలనీ, తిరుమలగిరి (గ్రా) & మం.
2. బానోత్ సరోజని భర్త: వడ్లమాల చంద్రమోహన్, తండ్రి: బాలియ్య, వయస్సు: 39 సంలు, వృత్తి:గృహిణి, నివాసం: ఇం.నెం.6-96,బీసి కాలనీ, తిరుమలగిరి (గ్రా) & మం. ....ప్రతివాదులు

సమన్లు

పై వాది బ్యాంకు డబ్బులు రాబట్టు కొరకై పై కోర్టులో మీపైన దావా వేసినారు. మీకు పలుమార్లు సమన్లు పంపినను అందక తిరిగి వచ్చుచున్నవి. కావున బ్యాంకు వారికి రావాల్సిన డబ్బు రూ. 2,60,462/- (రెండు లక్షల అరవై వేల నాలుగు వందల అరవై రెండు రూపాయలు) మరియు వడ్డీ రాబట్టుకొనుటకై మీపైన దావా వేసినారు. ఇట్టి కేసు వాయిదా ది:22/11/2024 న కలదు. కావున పై తెలిపిన కోర్టునందు మీరు ప్రత్యక్షంగా గాని వకీలు ద్వారా కానీ ఉదయం 10.30 నిులకు పైన తెలిపిన కోర్టు నందు హాజరుకావలెను. లేని యెడల కేసును పరోక్షంగా తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)
దంతాల శ్రీనివాసులు నాయుడు
అడ్వకేట్ & నోటరీ
సూర్యాపేట.
సెల్: 9848431079.



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్‌గౌడ్,పీఏసీఎస్ చైర్మెన్ నాగుల వంచ వెంకటేశ్వర్‌రావు, స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ స్థంభ మహోత్సవం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని బురాఖిత్తపల్లి (గ్రామపంచాయతీ పరిధిలోని పాలు బంద తండాలో సోమవారం గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ మేరమ్మ యాడీ,శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన,ధ్వజ స్థంభ మహోత్సవం ఎంతో ఘనంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మాజీ ఫైనాన్స్ కమిటీ మెంబర్, జెడ్పీటీసీ పాతం సురేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మేరమ్మ ఆలయ నిర్మాణానికి, సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి, ధ్వజస్థంభ ఏర్పాటుకు రూ.2,50,000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సోదరులు శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మా నాయక్,పాండు నాయక్,శ్రీను నాయక్ టీచర్,సుధాకర్ నాయక్, కొర్ర శ్రీను,లక్ష్మణ్,జాటావత్ హనుమంత్, పందుల పాండు గౌడ్,మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు,మాజీ ఉపసర్పంచ్ పార్వతమ్మ గిరీష్,వరికప్పల జంగయ్య,జావేద్,కారింగు యాదయ్య,కోట్ల మధుకర్,కారింగు నర్సింహ, చింతల శ్రీను, బొడ్డుపల్లి సైదులు, దూసారి పాండు గౌడ్, మిద్దె కొండయ్య, వహీద్ పాల్గొన్నారు.

దళారులకు పత్తిని అమ్ముకొని రైతులు నష్టపోవద్దు

- రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదు
- డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి రైతులకు సూచించారు.సోమవారం మండల కేంద్రంలోని కార్తికేయ కాటన్ మిల్లులో సీసీఐ అధికారులతో కలిసి సీసీఐ కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పత్తి అమ్ముకునేందుకు వచ్చిన రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా పత్తిని కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా పండించిన



పంటకు మద్దతు ధర పొందే విధంగా రైతులు సీసీఐ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు.రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చండూర్ సీసీఐ కొనుగోలుకేంద్రం ఇన్‌చార్జి బాలచందర్ నిమ్మా, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగరాజు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి , కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న, జాల వెంకన్న యాదవ్, బూడిద లింగయ్య యాదవ్, తాటికొండ సైదులు , మాజీ ఎంపీటీసీలు జిట్టగోనియాదయ్య, పందులభాస్కర్, కాంగ్రెస్ మండలనాయకులు బొల్లంవెంకన్న, ముచ్చపోతుల శ్రీనివాస్,జిట్టగోనిసైదులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోదాడ వారి కోర్టులో
O.S.No. 251 OF 2024

Between:
1. Madineni Kanthamma
2. Madineni Narasima Rao
3. Madineni Saraswathi
4. Madineni Nanda Mohan
5. Madineni Chetan @ Naga Chetan

Plaintiff's No.4 and 5 are being minors Rep by their natural Mother/ guardian Madineni Saraswathi i.e., the plaintiff No.3 herein ...Plaintiffs

And

To whom so ever it may concerned ...Defendants

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన వాది వారిని లేట్ మాదినేని వెంకట రమణ గారికి చెందిన వారికి మరియు వారియొక్క ఆస్తులకు సంభందించి లీగల్ హెయిర్ గా డిక్లేర్ చేయమని పైన తెలిపిన కోర్ట్ వారి నందు పైన తెలిపిన వాది (Plaintiff's No.1 to 5) డిక్లరేషన్ ఆఫ్ లీగల్ హెయిర్స్ దావా దాఖలా చేసి యున్నారు.

కావున పైన తెలిపిన లేట్ మాదినేని వెంకట రమణ గారి పై కానీ వారి ఆస్తులపైన కానీ యెవ్వరికైన ఎట్టి అభ్యంతరములు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల పైన తెలిపిన గౌరవ కోర్ట్ వారి యెదుట ది.06-11-2024 ఉదయం 10-30 గంటలకి స్వయముగా కానీ న్యాయవాది కానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలేను లేనిచో మీ పరోక్షములో పైన తెలిపిన దావా తీర్మానించబడును.

(గౌరవ కోర్టువారి అనుమతితో)
ఉసిరికాయల రవికుమార్ అడ్వకేట్
ఉత్తమ్ పద్మావతి నగర్,
కోదాడ మున్సిపాలిటీ,
సూర్యాపేట జిల్లా.
సెల్:8074385250.

స్థలం : కోదాడ,
తేది:21.10.2024.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBI-TRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A.C.F.NO.MNL/NLG/300 of 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD. Suryapet Branch, Represented by itsLegal Officer Sri M.Narsimha Raju, S/o. Pichaiah R/o.Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు, సాధారణ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ- 2025 అవగాహన కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ''లెక్టర్ సి.నారాయణరెడ్డి ఆర్డీఓలను ఆదేశించారు.సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు , ఆర్డీవోలు, తదితరులతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ -2025 ముందస్తు కార్యక్రమాలు, అనంతరం చేపట్టే కార్యక్రమాలు,ఓటరు అవగాహన కార్యక్రమాలపై హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదును ఎప్పటికప్పుడే పర్యవేక్షించాలని, వీటిపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి అర్హులైన టీచర్లందరూ ఓటరుగా నమోదయ్యేలా ఫారం- 19 లో దరఖాస్తు చేయించాలని, వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిష్కరించడం పై దృష్టి సారించాలని చెప్పారు .జిల్లాలో సుమారు 3500 నుండి 4000 మంది టీచర్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లుగా నమోదు కావాల్సి ఉందని, ఈ విషయమై తక్షణమే తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించాలని చెప్పారు. ఎంఈఓ ద్వారా అన్ని పాఠశాలల హెడ్మాస్టర్‌లతో ఆ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు ఓటరు గా నమోదైన టీచర్ల వివరాలను సేకరించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా చూడాలన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ఈనెల 26 లోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ,మండల విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు.సాధారణ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం- 2025 ముందస్తు కార్యక్రమాలు,ఓటరు అవగాహన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారందరూ ఓటరుగా నమోదయ్యేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని, ముఖ్యంగా ఎన్నికల సంఘం ద్వారా వచ్చిన కరపత్రాలు, గోడపత్రికలు అన్నింటిని గ్రామపంచాయతీ స్థాయి వరకు వెళ్లేలా చూడాలని చెప్పారు . చునావ్ పాఠశాలలో భాగంగా జిల్లాలోని అన్ని ఇంటర్ కళాశాలలు, ఉన్నత పాఠశాలలో లిటరసీ క్లబ్బులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే కళాశాలల్లో క్యాంపస్ అంబాసిడర్లను నియమించాలన్నారు. నియోజకవర్గాల స్వీప్ నోడల్ అధికారుల ద్వారా ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. అలాగే రెండు రోజుల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలపై జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా పరిషత్ సీఈవో, స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డిని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు అవగాహన కార్యక్రమాలలో భాగంగా చునావ్ పాఠశాల, ఓటరు అవగాహన కోసం ర్యాలీలు, 2 కె రన్ ,మానవ హారాల వంటివి నిర్వహించాలని, ప్రత్యేకించి ఓటరు జాబితా పై వచ్చిన ఫారాలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిష్కరించాలని చెప్పారు .స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు శ్రీరాములు, సుబ్రమణ్యం, నల్గొండ ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

న్యాక్ ఏ గ్రేడ్ లక్ష్యంగా అధ్యాపకులు కృషి చేయాలి

- ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ-నల్గొండ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో రాబోవు న్యాక్ అక్రిడేషన్ ఏ గ్రేడ్ సాధనకు అధ్యాపకులు కృషి చేయాలని ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్. పేర్కొన్నారు.ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్.ఎంజీయూ ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య అల్తాఫ్‌హుస్సేన్ అధ్యాపకులతో రాబోయే న్యాక్ అక్రిడేషన్ ఏ గ్రేడ్ పాత్ర పై దిశా నిర్దేశం చేశారు. అధ్యాపకులు సమయపాలన, బోధన పరిశోధన పై దృష్టి సారించి విద్యార్థులలో క్రమశిక్షణ, జిజ్ఞాసను పెంపొందించే ప్రయత్నం చేయాలన్నారు. విద్యార్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని మరల అమలు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా 75శాతం హాజరు ఉంటేనే పరీక్షలకు అనుమతించనున్నట్టు, ఇంటర్నల్, ఎక్స్టర్నల్ మూల్యాంకనాలు సైతం అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఓఎస్‌డీ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాళ్లు, అరుణప్రియ, సుధారాణి వెంకటరమణారెడ్డి, ప్రేమ్‌సాగర్, డీన్లు సరిత, వసంత, రేఖ, ఆకుల రవి, దోమల రమేష్, మిర్యాల రమేష్, మాధురి, రూప, మద్దిలేటి, ఉపేందర్‌రెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



రైతులు మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని టేకులగూడెం, వల్లభాపురం, ఒగోడు, నెల్లిబండ, గోరింకలపల్లి గ్రామాలలో పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. కేంద్రాలలో లారీల ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు,డీటీసీఎస్ జ్యోతి, ఎంపీడీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ జమీరుద్దీన్, మండల వ్యవసాయ అధికారి జానిమియా పాల్గొన్నారు.

ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు అంజయ్య మృతి

నవతెలంగాణ-నకిరేకల్

మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కందికంటి అంజయ్య క్యాన్సర్ వ్యాధితో మృతి చెందారు. సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ విద్యా విధానం వల్ల ఎన్నో నష్టాలు ఉన్నాయని, మూడు నాలుగు రకాలుగా యూనివర్సిటీలను విభజించడం సరైనది కాదన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్‌బాబు, జిల్లా కమిటీ సభ్యులు, రూపావత్ విష్ణు, రామావత్ శ్రీకాంత్, నరేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎంపిక

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సన్‌సైన్ అవెన్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్నిసోమవారం జరిగిన జనరల్‌బాడీ సమావేశంలోఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా కొప్పుల రాము, ఉపాధ్యక్షులుగా సభరెడ్డి లింగారెడ్డి ప్రధాన కార్యదర్శిగా కంబాలపల్లి అంజన్న, జాయింట్ సెక్రటరిగా పి.శ్రీనివాస్, ట్రెజరర్గా జి. శివకమని జాయింట్ ట్రెజరర్‌గా కె.శ్రీనివాస్ చౌదరి, ఎక్సిక్యూటివ్ సభ్యులుగా ఎస్ మన్మధరెడ్డి-అమరవాజి. రాజు పి వెంకన్న ఎ నర్సారెడ్డిలు ఎన్నికయ్యారు. ఈకార్యవర్గము రెండు సంవత్సరాలు కొన సాగుతోంది. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు కొప్పు రాము మాట్లాడుత కాలనీలో ఓనర్స్ సహకారంలో బీటీ రోడ్ల నిర్మాణచడంతోపాటు. వచేలిక వధతుల కల్పనకు కేషి చేస్తామని పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో గంగారావ్. ఆ శ్రీనివాస్,లక్ష్మిరెడ్డి పవన్ పవార్, శ్రీనివాసరాల్, మూతల్రావు/ఆర్. హెక్కెట్రెడ్డి బొక్కెయితో. పి.రవి. జి.శ్రీనివాస్దితరులు పాలగొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కో కన్వీనర్‌గా నాగిళ్ల మారయ్య

నవతెలంగాణ-మర్రిగూడ

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కో కన్వీనర్‌గా మండలంలోని చర్లగూడెం గ్రామానికి చెందిన మాల మహానాడు మండల అధ్యక్షులు నాగిళ్ల మారయ్య నియామకమయ్యారు.సోమవారం మునుగోడు మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మెన్ లకుమాల మధుబాబు చేతుల మీదుగా ఆయన నియామకపత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియమకానికి సహకరించినటువంటి రాష్ట్ర మరియు జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఎస్సీ ఉపకులమైన మాల కులస్తులందరిని సంఘటితం చేసి మాలలపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బేరి గురుపాదం,ఎనమల అనిల్, జిల్లా వైస్‌చైర్మెన్ చింతపల్లి బాలకృష్ణ, అద్దంకి రవీందర్, సంద యాదగిరి, అంగరాజు, స్వర్ణలత, అద్దంకి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీ కళాశాలలో జాతీయ సదస్సు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నాగార్జున ప్రభుత్వ కళాశాల అర్థశాస్త్ర విభాగంలో డిసెంబర్ 20, 21వ తేదీలలో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డా. ఎస్.ఉపేందర్ తెలిపారు.ఈ మేరకు సోమవారం సదస్సు బ్రోచర్‌ను తమ కార్యాలయంలో ఇతర అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. స్థిరమైన అభివృద్ధి-అవకాశాలు, సవాళ్లు' అనే అంశంపై జరిగే ఈ జాతీయ సదస్సులో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి, వివిధ విశ్వవిద్యాలయాల నుండి అకాడమీషియన్సు, ఆర్థికవేత్తలు, ప్రొఫెసర్లు, వివిధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగు ఈ సదస్సులో జిల్లాలోని అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఇతోధికంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఆసక్తి గల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తగిన రుసుం చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకొని సదస్సులో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. పరంగిరవికుమార్, వైస్‌ప్రిన్సిపాల్ డా. పిల్లి సురేష్‌బాబు, సదస్సు కన్వీనర్ డా.డి.మునిస్వామి, నిర్వాహక సంచాలకులు ఎ. మల్లేశం, పరీక్షల నియంత్రణాధికారి బి. నాగరాజు, ఎన్‌సీసీ ఆఫీసర్ సిహెచ్ సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా.అనిల్ బొజ్జ, ఎన్.కోటయ్య, తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, చరిత్ర విభాగం అధ్యక్షులు డా. భట్టు కిరీటం, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



సమాజం కోసం ప్రాణాలర్పించడానికైనా వెనకాడని సేవకుడు పోలీసు

- అమరుల పోలీస్ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25వేల ఆర్థికసాయం
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సమాజాన్ని శాంతియుతంగా ఉంచడంలో పోలీసుల పాత్ర మరువలేనిదని, ఏ స్వార్థం లేకుండా సమాజం కోసం ప్రాణాలర్పించడానికైనా వెనకాడని సేవకుడు పోలీసు అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కొనియాడారు. సోమవారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీసు అమర వీరుల సంస్మరణ(పోలీస్ ఫ్లాగ్ డే) దినోత్సవానికి ఆయన హాజరయ్యారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం, సమాజ సేవ కోసం అమరులైన ప్రతి పోలీసు కుటుంబానికి తన సానుభూతిని తెలియజేశారు. పోలీసులు వారి జీవితాలను పణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తారని, పోలీస్ స్టేషన్ అంటే భయపెట్టే కేంద్రం కాదని, బాధలను తీర్చే కేంద్రమని అన్నారు.

అమరులైన పోలీస్ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 వేల ఆర్థికసాయం

సమాజ శ్రేయస్సు కోసం ఎందరో పోలీసులు వారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారని,నల్గొండ జిల్లాలో సుమారు 15 మంది పోలీసులు అమరులయ్యారని, వారి కుటుంబాలకు తాను అండగా ఉంటానని, అమరులైన పోలీసు కుటుంబాలకు సహాయం చేయడం విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి తగువిధంగా ఆదుకుంటామన్నారు.అంతేకాక కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అమరుల పోలీస్ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 వేల ఆర్థికసాయాన్ని మంత్రి ప్రకటించారు.. అంతేకాక వారి పిల్లల ఉన్నత చదువులకు, ఖర్చులకు సైతం అండగా ఉంటానని తెలిపారు .అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు .సమాజంలో ప్రతి ఒక్కరు పోలీసులను గౌరవించాలని పిలుపునిచ్చారు.

ప్రాణాలర్పించిన కుటుంబాలకు అండగా ఉంటాం.

కలెక్టర్ సి.నారాయణరెడ్డి

దేశ సేవలో ప్రజల రక్షణకై శాంతిభద్రతలు కాపాడడంలో ప్రాణాలర్పించిన పోలీసులను స్మరిస్తూ వారికి నివాళులర్పించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. శాంతి,భద్రతలను కాపాడటంలో అతి ముఖ్య పాత్ర పోషించేది పోలీస్ శాఖ అని, పరిపాలనలో పోలీసు వ్యవస్థ వెన్నెముక లాంటిదని అన్నారు. అభివృద్ధి పరిగెత్తాలంటే శాంతిభద్రతలు సవ్యంగా ఉండాలని చెప్పారు .

పోలీసులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధి

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటు ప్రాణాలు కోల్పోతున్న పోలీసులు గొప్పవారని.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు .పోలీస్ వీధి నిర్వహణ కత్తి మీద సాములాంటిదని సమాజం అమరులైన పోలీసుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేదని, వారి సేవలకు అందరూ రుణపడి ఉండాలని అన్నారు. నల్గొండ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషికి తనవంతు సహకారం అందిస్తానన్నారు .

15 మంది పోలీసులు అమరులయ్యారు.

ఎస్పీ శరత్ చంద్రపవార్

విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా 214 మంది పోలీస్ లు చనిపోతే, తెలంగాణలో ఒకరు చనిపోయారని ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు.నల్గొండ జిల్లాలో 1991 నుండి 2024 వరకు 15 మంది పోలీసులు అమరులయ్యారని, ప్రాణాలు తెగించి పోరాడి ప్రాణాలు కాపాడే పోలీసులకు ఈ సందర్భంగా ఆయన వందనం సమర్పించి పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు.విధి నిర్వహణలో అమరులైన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, అదనపు ఎస్పీ రాములునాయక్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేష్, డీఎస్పీలు,పోలీసు అధికారులు, పోలీసు అధికారుల సంఘం నాయకులు,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అమరవీరుల కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో అమరులైన 15 మంది పోలీసు కుటుంబసభ్యులకు మంత్రి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున చెక్కులు అందజేశారు.

మత్స్యకారులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

నవతెలంగాణ-కట్టంగూర్

మత్స్యకారులు, మత్స్య కార్మికులకు బడ్జెట్‌లో రూ. 5000 కోట్లను కేటాయించాలని తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముర్రారి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని ఈదులూరు గ్రామంలో మత్స్యకారుల సొసైటీ ఏర్పాటు చేసి 24 ఏండ్ల సందర్భంగా జెండాను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.ఉచిత చేప పిల్లల పంపిణీ రద్దుచేసి ప్రతి మత్స్య సొసైటీఖాతాలో నగదు జమచేయాలని,50 ఏండ్లు నిండిన మత్స్య కార్మికులందరికీ వృద్ధాప్య పింఛన్, ప్రతిమత్స్య సొసైటీ సభ్యునికి ద్విచక్ర వాహనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని కోరారు.జిల్లాలో పెద్దఎత్తున చెరువులు, కుంటలు కబ్జాకు గురయ్యాయన్నారు.జిల్లావ్యాప్తంగా హైడ్రా తీసుకొచ్చి చెరువులు,కుంటలల్లో సరిహద్దురాలు పాతాలని, శాటిలైట్ సర్వే చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈదులూరు గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నార్ల వెంకటనారాయణ,కార్యదర్శి నూతి వెంకన్న, నీలం రాములు, తవీడ బోయిన వెంకయ్య, నార్ల యాదయ్య అప్పరబోయిన సుధాకర్, తవిడ బోయిన తిరుమలేశ్, నార్ల యాదయ్యతదితరులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర మహాసభలకు తరలిన నల్లగొండ జిల్లా ప్రతినిధుల బృందం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

భద్రాద్రి కొత్తగూడెంలో ఈనెల 21, 22, 23వ తేదీలలో జరుగుతున్న ఐద్వా రాష్ట్ర 4వ మహసభలకు నల్గొండ జిల్లా కేంద్ర ప్రతినిధుల బృందం సోమవారం తరలి వెళ్ళింది. తరలివెళ్లిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, ఆఫీస్ బేరర్స్ భూతం అరుణకుమారి, మేకల వరుణ, ఎస్‌కే సుల్తానా, జిల్లా కమిటీ సభ్యులు జంజిరాల ఉమా, గోలి వెంకటమ్మ, బాలమ్మ తదితరులు ఉన్నారు.

సూరమ్మ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామానికి చెందిన మందడి సూరమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం ఆమె మృతదేహాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా పెద్దకాపర్తిలో విద్యార్థుల భారీ ర్యాలీ

నవతెలంగాణ-చిట్యాల

రామన్నపేట, పెద్దకాపర్తి ప్రాంతంలో ప్రజల ప్రాణాలను తీసేపర్యావరణానికి హాని కలిగించే ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేసే దిశగా తీసుకుంటున్న చర్యలను పూర్తిగా వ్యతిరేకిస్తూ ఈ నెల 23న రామన్నపేటలో జరిగే ప్రజా అభిప్రాయ సేకరణలో కంపెనీకి వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని కంపెనీని అడ్డుకోవడానికి పెద్దఎత్తున తరలిరావాలని సోమవారం మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో మాజీ సర్పంచ్ మర్రి జలందర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్‌మాదిగ, బీఆర్ఎస్ నాయకులు ముద్దసాని రమణారెడ్డి, ఆవుల జానయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి,బీజేపీ, కాంగ్రెస్,బీఆర్ఎస్, బీఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల యాదగిరి, సాగర్లనాగరాజు, ఏర్పుల గణేష్, పున్నవిష్ణు,నూతి తిరుమలేష్, ఏర్పుల రాకేష్, ఎర్పుల దామోదర్, చిలువేరు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా సెక్రెటరీగా బోగరి రామకృష్ణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా సెక్రెటరీగా బోగరి రామకృష్ణను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా చైర్మెన్ బోడ స్వామి తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకొని రామకృష్ణకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డీసీసీ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, జిల్లా చైర్మెన్ బోడ స్వామి మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎస్సీ డిపార్ట్మెంట్ అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు పెరిక హరిప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుడుతాల నాగరాజు, శ్రీనివాస,బాకీ శివ, యేసు,రంజిత్ , నవీన్, వంశీ యాదగిరి భరత్ అజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టీబీ నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండలంలోని ఏనుబాములలో సోమవారం మండల ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో టీబీ అనుమానితుల రోగుల నుండి రక్త నమూనాలను సేకరించారు. ఈ వైద్య శిబిరంలో 18 మంది టీబీ అనుమానితులు తమ రక్త నమూనాలను అందించారు. సేకరించిన ఈ రక్త నమూనాలను టీబీ నిర్ధారణ పరీక్షల కోసం హైదరాబాద్ ల్యాబ్ కి పంపించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఎస్ సీహెచ్ ఓ యాదగిరి, ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎంలు సంధ్య, ఎండీ వజీరా భాను, ఆశా వర్కర్లు అరుణ, మల్లమ్మ పాల్గొన్నారు.

అయోడిన్ లోపంతో మందబుద్ధి

మండల వైద్యాధికారి స్రవంతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అయోడిన్ లోపంతో మందబుద్ధి, చురుకుదనం లేకపోవటం, పెరుగుదల లేకపోవడం, జ్ఞాపకశక్తి తగ్గి చదువులో వయసుకు తగ్గ ప్రతిభ చూపించలేకపోవటం వంటివి జరుగుతాయని మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతుల నివారణ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించి మాట్లాడారు. వ్యక్తి ఆరోగ్య పరిస్థితి తమ దేహ జీవక్రియలపై ఆధారపడి ఉంటుందని, జీవక్రియలు సక్రమంగా జరగాలంటే సూక్ష్మ మూలకాలు అవసరమని అన్నారు. పుట్టిన పిల్లలను అయోడిన్ లోపం వలన వయసు పెరిగే కొద్దీ పురోభివృద్ధిపై ప్రభావం చూపిస్తుందని, కావున అందరూ వంటలలో తప్పనిసరిగా అయోడైజ్డ్ ఉప్పుని వాడవలెనని అన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ శశిరేఖ, హెచ్ఈవో చంద్రశేఖర రాజు సూపర్వైజర్లు బి సైదులు, జానకమ్మ ఏఎన్ఎంలు వీరమ్మ, సైదమ్మ, ఇందిర, మాధవి, సునీత, ఆశాలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మద్దిరాల

మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మండలంలోని గోరంట్ల గ్రామంలో పిఎసిఎస్ కేంద్రాన్ని చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి మండల కేంద్రం తోపాటు పోలుమల్ల గ్రామంలో ఏపీఎం మైస య్య ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అతి త్వరలోనే మిగిలిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని బిఆర్ఎస్ మాటలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిఓ వెంకన్న సిసి రమేష్ సీసీ నాగార్జున్ రెడ్డి ఏఈఓలు మనోహర్ అనూష మాజీ ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న రేతినేని శ్రీనివాస్ మోడం వెంకన్న తీగల వెంకన్న సంఘ బంధం అధ్యక్షురాలు మహిళా సంఘం సభ్యులు రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళాజాతా

నవతెలంగాణ-మద్దిరాల

జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సూర్యాపేట ఆదేశాల మేరకు మండల పరిధిలోని గుమ్మడవెల్లిలో మాదకద్రవ్యాల నిషేధం, గంజాయి నియంత్రణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి, సూర్యాపేట జిల్లా, ఈర్ల సైదులు కళాబృందంచే సోమవారం కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెన్నెల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేతినేని శ్రీనివాస్ టీం సభ్యులుమాగి శంకర్,గడ్డం ఉదయ్, మేడిపల్లి వేణు ,పాలకుర్తి శ్రీకాంత్, ఉపేందర్, గజ్జి మంజుల,నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, రాధ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అమరవీరుల సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

వీధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని ఎస్సై ముత్తయ్య అన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి శాంతి స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు సేవకు త్యాగానికి ప్రతి రూపాలని వివిధ నిర్వహణలో అమరవీరులైన వారికి నివాళులర్పించారు వారి త్యాగాలకు వెలగట్టలేమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుదా సుదాకర్ రెడ్డిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గుండ్ల సింగారంలో ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రం విధించిన నియమా నిబంధనలో పాటిస్తూ వారికి సహకరించి ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కో ఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ షేక్ బడే షాప్, ఐకెపి సీసీ ముత్తయ్య కాంగ్రెస్ నాయకులు చురకంటి చంద్రారెడ్డి బొడ్డుపెల్లి అంజయ్య, జట్టంగి గణేష్ బద్దం ప్రశాంత్ రెడ్డి మధుకర్ రెడ్డి అనిల్, రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండాలి..

వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకులు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మెన్ నాయిని జమున మాధవ రెడ్డి అధ్యక్షతన జరిగిన మొదటి పాలక వర్గ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు, రైతులకు ఎప్పటికప్పుడు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి,పాలక వర్గ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ సెక్రెటరీ కిరణ్ కుమార్, అగ్రికల్చర్ ఏడి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

రాజకీయ 'రివేంజ్'

- ముదిరిన పొలిటికల్ వార్
- వెలుగులోకి ప్రభుత్వ భూమి
- ఎలా వచ్చిందో చెప్పాలని నోటీసు
- కొనుగోలుదారుల్లో కలవరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇప్పుడు రాజకీయ రివేంజ్ కొనసాగుతోంది. ఎన్నడూ లేని విధంగా ప్రత్యర్థులను రాజకీయకంగా సమాధి చేసే పని ఇప్పుడు మిర్యాలగూడలో నడుస్తోంది. అది కూడా అధికార కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగడం విశేషం. వీరి వివాదం కాస్తా తారాస్థాయికి చేరింది. గతంలో తమను ఇబ్బంది పెట్టిన వారి అంతు చూడలని ఎదురుస్తున్న ప్రముఖ ప్రజాప్రతినిధికి ప్రత్యర్థి గ్రూప్‌లోనే ఆర్థిక విభేదాలు కలిసి వచ్చింది. దానిని అడ్డుపెట్టుకొని రాజకీయం చేసి ఇబ్బంది పెట్టాలని చూడగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఆ వివరాలు ఏమిటో చూద్దాం..

వెలుగులోకి భూ కుంభ కోణం

మిర్యాలగూడ పట్టణంలోని ప్రముఖుల మధ్య భూవివాదం చిలికి చిలికి గాలివానలా మారి 65 సంవత్సరాల క్రితం జరిగిన భూ కుంభకోణం బయట పడింది. మిర్యాలగూడ పట్టణం సాగర్ ప్రధాన రోడ్డుపై సర్వే నంబర్ 992లోని సుమారు 10 గుంటల భూవివాదం పరాకాష్టకు చేరుకోవడంతో అధికార పార్టీలో చేరి పదవిలో ఉన్న ప్రముఖుడు, మరో ఇద్దరి మధ్య అమ్మకాల విషయంలో వివాదం చెలరేగింది. 35 శాతం భూమిలో ఉన్న వాటా అమ్ముతా రూ.15కోట్లు ఇవ్వాలని, ఇద్దరి చేతిలో ఉన్న 60 శాతం భూమి అమ్మితే రూ.9కోట్లు ఇస్తానని పేచీ పెట్టడంతో విసిగి పోయిన ఇద్దరు ప్రముఖుడి కంటే ఇంకా పవర్‌ఫుల్ ప్రముఖుడిని ఆశ్రయించారు. దీంతో పహాని తీయడంతో ప్రముఖులు కొనుగోలు చేసిన భూమి పహానిలో 992 సర్వే నంబర్‌లోని 8.38 ఎకరాలు ఆబాది అంటే గ్రామ కంఠంలోనిదని తేలింది. దీంతో మున్సిపల్ అధికారులు ఈ నెల 19న ఆ భూమి కొనుగోలు చేసిన వ్యక్తులకు నోటీసులు అందజేశారు. నోటీసు అందిన వారం రోజులలో సమాధానం ఇవ్వాలని, లేకుంటే స్వాధీనం చేసుకుంటామని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. ఇంత జరగడానికి అధికార పార్టీ నేత హస్తం ఉందని, ఇందుకు రాజకీయ విభేదాలు కూడా కారణమని తెలుస్తుంది. చట్ట సభలో ఉన్న ప్రతినిధిని బాధితులు ఆశ్రయించడం జరిగిందని తెలిసింది. దీంతో మున్సిపల్ అధికారులు


వివాదంగా మారిన స్థలం

రంగంలో దిగినట్టు తెలిసింది. మొత్తం మీద 65 సంవత్సరాల క్రితం ఆ భూమిలో అప్పుడు టౌన్ మునిసిపాలిటీ చైర్మెన్ నివాసం ఉండే ఆయన షాపులు నిర్మించి అద్దెలకు ఇచ్చారు. ఆయన మరణించిన అనంతరం ఆ స్థలాన్ని అమ్మేశారు. నాలుగయిదు చేతులు మారాయి. ప్రస్తుతం పొత్తులో ఉన్న స్థలంలో తాత్కాలికంగా అద్దెకిచ్చారు. ఆ అద్దెలను కూడా అతడే తీసుకోవడంతో వారిలో ఉన్న ఆర్థిక వివాదం మరింత పెరిగింది.

నోటిసు ఇచ్చిన మాట వాస్తవమే:

మున్సిపల్ డీఈ వెంకన్న

992 సర్వే నెంబర్లో 10 గుంటల భూమి ఎలా వచ్చిందో చెప్పాలని కొనుగోలుదారులకు నోటీసులు ఇచ్చిన మాట వాస్తవమే. ఏడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని కోరాం. కొనుగోలుదారులు ఒక్కరోజులోనే సమాధానం ఇచ్చారు. వారిచ్చిన సమాధానం, డాక్యుమెంట్లు ఆధారాలను ఉన్నతాధికారులకు సమర్పించాం. ఆ డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో విచారిస్తాం.

ఘనంగా మత్స్యకార్మిక సహకార సంఘ వార్షికోత్సవం

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ మత్స్య కార్మిక సంఘం 24వ వార్షికోత్సవం సందర్భంగా తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు కాకర్ల రమేష్ ఆధ్వర్యంలో సభ్యులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయాలని అని కోరారు, మత్స్య కార్మికుల ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో వాటా కల్పించాలని కోరారు ప్రమాదవశాత్తు చనిపోయిన మత్య కార్మికుల కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియ చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మత్య కార్మిక సహకార సంఘం ఉపాధ్యక్షులు గోనెల మల్లేష్ కార్యదర్శి చెరుకు శ్రీను, డైరెక్టర్స్ రెగుల మహేష్ మహేందర్, మదు, చెరుకు , సోమయ్య, అంజయ్య, గొడుగు సొమ్మల్లు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-మద్దిరాల

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండల కేంద్రానికి సమీపంలో జాతీయ రహదారి 365పై చోటు చేసుకుంది. ఎస్సై వీరన్న తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహన్ పురం గ్రామానికి చెందిన ఆబోతు ప్రశాంత్ (27)పల్సర్ మోటార్ సైకిల్ పై తన అత్తగారి ఇల్లు తొర్రూరు మండలం అమ్మపురం గ్రామానికి వెళుతుండగా ఏదో గుర్తు తెలియని వాహనం బలంగా దీకొట్టడం తో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని బందువులకు సమాచారమందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేనూ రైతు బిడ్డనే

- బత్తాయి రైతులకు భరోసాగా కలెక్టర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాలో సాగు నాసిరకమైన ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్,మార్కెటింగ్ ఎదుర్కొంటున్న సమస్యలపై బత్తాయి రైతు వేదిక బృందం సోమవారం ప్రజావాణిలో నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కలిశారు. కలిసిన రైతు బృందంతో కలెక్టర్ మాట్లాడుతూ.. నేను రైతు బిడ్డ నేనని అహర్నిషలు కష్టపడే రైతుకి భరోసాగా ఉంటానని హామీ ఇచ్చారు.అదేవిధంగా నల్గొండ జిల్లాలో బత్తాయి సాగు పై రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆరా తీస్తానని,గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గ్రౌండ్ రిపోర్ట్ సంబంధిత డిపార్ట్మెంట్ నుంచి తెప్పించుకొని పరిష్కారం చూసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలోని బత్తాయి రైతులందరూ కలిసి ఎస్‌పీఓ ఏర్పాటు చేసుకోవాలని కలిసిన బృందానికి కూడా సూచించారు.మహారాష్ట్రలోని సయాద్రి ఎఫ్ఓని సందర్శించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో డీహెచ్ఎస్ఓ సాయిబాబా, హార్టికల్చర్ అధికారి అనంతరెడ్డి, బత్తాయి రైతులు పులిమామిడి శ్రీనివాస్, చిర్ర భూపాల్‌రెడ్డి,చిలుక వెంకట్‌రెడ్డి, మారేపల్లి ప్రదీప్‌రెడ్డి, కండిమళ్ళ శివారెడ్డి, తాటి మాధవ్‌రెడ్డి, దుదిపాల శ్రీనివాసరెడ్డి, గోగు రవి కుమార్, కుందూరు కిరణ్ రెడ్డి, ఎ.గిరిరాజు, బోధనపువెంకటరెడ్డి, శీలం శేఖర్‌రెడ్డి, కోమిటిరెడ్డి వెంకట్‌రెడ్డి,పాలకూరి శ్రీనివాస్,కోమరబోయిన నాగయ్య, నామిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-పెద్దవూర

మండల వేదికగా పెద్దవూర సిద్ధార్థ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 1997-98 పదవతరగతి చదువుకున్న విద్యార్థులు, అలనాటి ఉపాధ్యాయులు మళ్లీ సోమవారం కలుసుకున్నారు. ముందుగా తమతో చదువుకుని అకాలమరణం చెందిన స్నేహితుల చిత్రపటాలకు నివాళులర్పించారు. నాటి గురువులను సన్మానించారు. అనంతరం పెద్దవూర మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్థి ఎస్ కే ఖాజావలిక్ర మృతి చెందారు. ఖాజావలి కుటుంబ సభ్యులకు పూర్వపు విద్యార్థులు 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్దార్థ విద్యానికేతన్ పౌండర్ వడ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, సురేందర్, రాంరెడ్డి, గుంటుక రామాంజి రెడ్డి వెంకటయ్య, జానయయ్య, పూర్వపు విద్యార్థులు ప్రభాకర్ రెడ్డి,నాగేశ్వర్ రావు, వినోద్,శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటయ్యమంగమ్మ,గౌస్, దేవేందర్,శ్రీదేవి, జ్యోతి, స్వప్న పాల్గొన్నారు.

కొనుగోళ్లలో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

ఎమ్మెల్యే బాలు నాయక్

నవతెలంగాణ-దేవరకొండ

నాణ్యత పేరుతో ధాన్యం కొనుగోలులో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హెచ్చరించారు. సోమవారం నేరేడు గుమ్ము మండలం పేర్వాల గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ అందించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలిచారన్నారు. రైతు పండించిన ఏ గ్రేడు ధాన్యానికి రూ.2320, సీ గ్రేడు ధాన్యానికి రూ.2300 ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. కాంట అయిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లతో గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ కొంఢ్ర శ్రీశైలం యాదవ్, జాల నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, లోకసాని కృష్ణయ్య బిక్కు నాయక్, యుగంధర్ రెడ్డి, రమేష్ నాయక్ సుజీత్,సుభాష్ నాయక్ పాల్గొన్నారు.

ప్రశాంతి స్కూల్ విద్యార్థులు పోలీస్‌స్టేషన్ సందర్శన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ సురేష్ కుమార్, పట్టణ ఎస్సై కుమారస్వామియాదవ్‌తో కలిసి, మాట్లాడినట్టు పాఠశాల ప్రిన్సిపల్ తోటకూర యాదయ్యయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కౌసల్య, సురేందర్, భవ్య, పాల్గొన్నారు. ఏడవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని గ్రామసభల ద్వారా మున్సిపాలిటీలో వార్డు సభల ద్వారా ఎంపిక చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను, డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలకు ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 33ను అమలు చేయాలని కోరుతున్నాం కానీ గ్రామాలలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులను మాత్రమే గుట్టు చప్పుడు కాకుండా వారి కార్యకర్తలతోటి కమిటీలు వేసి అధికారులకు పంపుతున్నారని ఆరోపించారు. కమిటీలను రద్దుచేసి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్ దబ్బేటి శైలజ మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత మోత్కూర్ మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య సింగిల్ విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య, నాయకులు చౌగోని సత్యంగౌడ్, కంచర్ల క్రాంతికుమార్ రెడ్డి, నేర్లకంటి మచ్చ గిరి, అన్నందాస్ విద్యాసాగర్, బందెల శ్రీను, పొన్నె బోయిన మచ్చగిరి, చుక్కఅశోక్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణా టీకాలను వేయించాలి

- మండల పశు వైద్యాధికారి నరేశ్

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలంలోని ప్రతి రైతు తమ పశువులకు తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎ.నరేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో మొత్తం 93 పశువులకు టీకాలు వేయడం జరిగిందని, మంగళ బుధవారాలలో కూడా గ్రామంలో ఉచిత టీకాల కార్యక్రమం ఉంటుందని, ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రవికుమార్, గోపాలమిత్ర కుంచాల శ్రీనివాస్ రెడ్డి, రైతు సంఘం నాయకులు పల్లా సుదర్శన్, రైతులు నలమాస వెంకన్న, మహేష్ పాల్గొన్నారు.

29న మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 29న జిల్లాకేంద్రంలో నిర్వహించనున్న మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సు జయప్రదం చేయాలని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం యాదాద్రిపట్టణంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆలేరు నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఎస్పీ జిల్లా నాయకులు బూడిదజానీమాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామిమాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాఅధ్యక్షులుదుబ్బ రాముకృష్ణమాదిగ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్‌మాదిగ, గోపాల్ దాస్ యాదగిరి మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొల్లూరు హరీష్ మాదిగ, ఎమ్మార్పీయాస్ పట్టణ అధ్యక్షులు ఆకారపు లక్ష్మీనారాయణమాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు వంకరి శ్రీకాంత్ మాదిగ, బొల్లారం రవిమాదిగ పాల్గొన్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీతో బ్రతకలేని దుర్భరమైన పరిస్థితులను తేవొద్దు

నవతెలంగాణ-రామన్నపేట

మనుషులు, పశుపక్ష్యాదులు జీవించలేని, బ్రతకలేని దుర్భరమైన పరిస్థితులను తెచ్చే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రామన్నపేటను ఆనుకొని ఏర్పాటు చేస్తే సహించేది లేదని ప్రజా పోరాట సమితి (పిఆర్పిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్ చేశారు. రామన్నపేట ప్రధాన కూడలిలో పిఆర్పిఎస్, కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. పోరాట కమిటీ కన్వీనర్ బొడ్డు శంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పిఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వరకల్ గోపాల్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిల్లా వెంకటయ్య ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు అంజయ్య యాదవ్, కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కో కన్వీనర్ నన్నూరి శంకర్ రెడ్డి, పట్టేటి రాములు, మారగోని శ్రీనివాస్ గౌడ్, బొడ్డు కాడయ్య, గోగు రమేష్ యాదవ్, పాలకూరి రమేష్ గుప్తా, నరసింహ చారి, కంచి లక్ష్మయ్య, పోషబోయిన నరసింహయాదవ్, బొడ్డు అంజయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జట్టుకు ఎంపికైన 'ఏవీఎం' విద్యార్థులు

నవతెలంగాణ-నకిరేకల్

నల్లగొండలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 ,17 విభాగంలో కబడ్డీ పోటీల్లో పాల్గొన్న నకిరేకల్ కు చెందిన ఏవిఎం విద్యార్థులు కబడ్డీ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అండర్-14 బాలికల విభాగంలో వి.తేజశ్రీ , వి. శ్రీ నిత్య నిఖిత, బాలుర విభాగంలో ఎం.చరణ్, కే.జగదీష్, పి.రామచంద్ర, కృష్ణుడు, సాయి చరణ్, అండర్ -17 బాలుర విభాగంలో ఎం. ప్రణయ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల పిడి నిమ్మల శంకర్, ఉపేందర్ తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులను ఏవిఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, ప్రిన్సిపల్ స్వప్నారెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కందల శ్రీకాంత్ రెడ్డి, పిఆర్ఓ పూర్ణచందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి

తెలంగాణలో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సల్కునూరు గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘంలో సుమారు రూ.25 లక్షల నాబార్డు నిధులతో నిర్మించిన గోదామును ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన 'ప్రజా సమస్యలపై ప్రజాపాలనలో ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలనలో భాగంగా వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రజలకు జవాబుదారీగా అధికారులు వ్యవహరించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల దరఖాస్తులను స్వీకరించి సహనంతో సమాధానం చెప్పాలని, వారి సమస్యలను ఆలకించి పరిష్కారం చూపాలన్నారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం, పేద, బడుగు, బలహీన, వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడిగా సైమన్

నవతెలంగాణ-మోత్కూర్

తెలంగాణ క్రిస్టియన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడిగా మోత్కూరు మున్సిపల్‌కేంద్రానికి చెందిన పాస్టర్ కపర్తి సైమన్ నియమాకమయ్యారు. సోమవారం. మోత్కూర్‌లోని క్రైస్ట్ కల్వరిచర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడిగా కపర్తి సైమన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కె.బాబును నియమిస్తూ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పీటర్ నియమాకపత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సైమన్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మండలాల్లో క్రిస్టియన్ రైట్స్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా క్రిస్టియన్ రైట్స్ అధ్యక్షుడు కేలోతు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దయాకర్, తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, ప్రధాన కార్యదర్శి ప్రభు కుమార్, పాస్టర్ డేవిడ్, అబ్రహం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మల్లగూడెంలో పశువులకు టీకాలు

నవతెలంగాణ-రాజపేట

పశు సంవర్ధక శాఖ రాజపేట మండల పశువైద్య శాల ఆధ్వర్యంలో సోమవారం మల్లగూడెం గ్రామంలో ఉచితంగా లిగేదెలలో, తెల్ల పశువులు, (ఆవులకు, ఎొద్దలకు) వాటి దూడలు (నాలుగునెలల వయస్సు నుండి) పశువులకు గాలికుంటువ్యాధి నివారణా టీకాలు వేశారు. 132 ఆవులకు, 15 గేదలకు గాలి కుంటువ్యాధి నివారణా టీకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లగూడెం గ్రామ పశుపోషకులు రైతులు జి.అశోక్, పశు వైద్య సహాయ కులు, శ్రీకాంత్, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మెన్ బాలరాజురెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యక్రమం అర్ధరహితం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలకేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ చేసిన కార్యక్రమాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, అది అర్థమైతమైనదని రాజపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిల్ల మహేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం రాజపేటలోని కాంగ్రెస్ మండలకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో రూ.40 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దన్నారు. కేసీఆర్ తెలంగాణ సెంటిమెంటుతో ప్రభుత్వం ఏర్పాటు చేసి ఎన్నో మాయలు మాటలు చెప్పి ఒక సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు బుడిగ పెంటయ్యగౌడ్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఇంజనరేష్, మండల నాయకులు నమిలే కేదారిగౌడ్, ఎక్స్ మార్కెట్ డైరెక్టర్ బాలరాజ్, మండల మహిళా అధ్యక్షురాలు రేణుక, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, టౌన్ అధ్యక్షుడు ఐరేని నవీన్‌కుమార్, మండల ఓబీసీ అధ్యక్షుడు బొంత సుధాకర్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, కల్లెం పాండు, యాదగిరి, సుభాష్‌రెడ్డి, పోచయ్య , రాములు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రాల ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని వెలిశాల, గుండెపురి గ్రామాలలో సేర్ప్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ హరిప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తాలు, మట్టి పెళ్లలు లేకుండా శుభ్రం చేసుకుని తేమశాతం సన్న రకానికి 14 శాతం దొడ్డు రకం 17శాతం ఎక్కువ ఉండకుండా ఆరబెట్టుకొని కేంద్రానికి తీసుకురావాలని చెప్పారు. దళారులకు రైతులు ధాన్యాన్ని విక్రయించుకుండా ఐకెపి పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని విక్రయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల వీరయ్య, దూపటి మల్లయ్య, మహిళ సమైక్య అధ్యక్షురాలు అలకుంట్ల ఉపేంద్ర, మాజీ జెడ్పిటిసి పాలకుర్తి రాజయ్య, లింగయ్య, ఏపిఎం మధుసూదన్, ఏఓ నాగేశ్వరరావు, సీసీలు విజయలక్ష్మి, ఇద్దయ్య, వివో ఏ లు సరస్వతి, మాధవి రైతులు, మహిళలు పాల్గొన్నారు.

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రభుత్వ ఐటీఐ ఆలేరులో ప్రవేశాలు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వఐటిఐ ఆలేరు అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్‌లలో అభ్యర్థుల కొరకు అడ్మిషన్స్ ప్రారంభించబడినవి. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిన తేదీ 30-10-2024 లోపున తెలంగాణ వెబ్‌సైట్‌లో వివరాలను నమోదు చేసుకోగలరను జిల్లా యువజన, క్రీడల అధికారి కె. ధనంజనేయులు పేర్కొన్నారు. సోమవారం భువనగిరిలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కోర్సుల వివరాలు: ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, 40 సీట్స్,1 సంవ త్సరం,10 వ తరగతి అర్హత, (2)ఇండస్ట్రియల్ రోబోటిక్, డిజిటల్ మాన్యు ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ ,40 సీట్స్,1 సంవత్సరం,10 వ తరగతి అర్హత, (3)ఆర్టిసన్ యూసింగ్ అడ్వాన్సడ్ టూల్20 సీట్స్1 సంవత్సరం10 వ తరగతి అర్హత, (4)బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫియర్ ,మెకా నికల్24 సీట్స్,2 సంవత్సరాలు,10 వ తరగతి అర్హత, 5)అడ్వాన్సడ్ సి.ఎన్.సి మెషినింగ్ టెక్నీషియన్,24 సీట్స్2 సంవత్సరాలు,10 వ తరగతి, 6)మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్,24 సీట్స్,2 సంవత్సరాలు10 వ తరగతి అర్హత ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు బి.హరికృష్ణ ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ 9866843920కు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని కోరారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి చెందిన సంఘటన సోమవారం రామకృష్ణాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...భువనగిరి మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బండ కృష్ణ వ్యవసాయబావి వద్ద తన పాడిగేదె గడ్డి మేస్తోంది ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తాకడంతో విద్యుదాఘాతమే అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేదె మృతి చెందడం వల్ల రూ. 80 వేల నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

నేటికి 1125 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేసిన 299 కొనుగోలు కేంద్రాల ద్వారా 1125 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి గోదాములకు తరలించినట్లు డీఎస్ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్‌ఎల్‌బీసీలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని డిఎం హరీష్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలకుగాను నేటికి 299 కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. సన్నధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేకంగా 75 సెంటర్లు ఓపెన్ చేశామని తెలిపారు. రైతులు సన్నధాన్యం అమ్మేందుకు ఈ కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

సాగర్‌లో 20 గేట్ల ద్వారా నీటి విడుదల

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ జలాశయానికి ఎగువ శ్రీశైలం నుండి గత రెండు రోజులుగా వస్తున్న వరద నీరు పెరుగుతూ ఉండడంతో 20 గేట్ల ద్వారా దిగువనకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ కు 2,02420 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుకుంటుంది. దీంతో సాగర్ డ్యాం 20 క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి 1,59,900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతోపాటు కుడి ఎడమ కాలువలకు, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, ఎస్ఎల్బీసీ ,వరద కాలువ ద్వారా సాగర్‌కు వచ్చింది వచ్చినట్టుగా బయటకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ జలాశయంలో590 అడుగుల నీటిమట్టం ఉంది.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని నెరడ, ఎల్లికట్టే గ్రామాల్లో సోమవారం రాత్రి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి గిట్టుబాటు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సింగల్ విండో చైర్మెన్ సుంకర మల్లేష్ గౌడ్, దుబ్బాక అమరేందర్ రెడ్డి ,కాటం వెంకటేశం, జడల చిన్న మల్లయ్య, గోలి గణేష్, ఐకెపి సిబ్బంది అధికారులు పాల్గొన్నారు